## చంద్రబాబుతో మంత్రి తుమ్మల భేటీ..




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు మనదేశం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 191 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- సోమవారం 08 జూలై 2024


## 'ఎల్లమ్మ తల్లి కాపాడాలి'..

### - తెలంగాణ ప్రజలకు గవర్నర్ బోనాల శుభాకాంక్షలు



**హైదరాబాద్, 7(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఆషాడ బోనాల సందడి షూరు అయ్యింది. ఈ బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాలు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. రాష్ట్ర ప్రజలను వ్యాధుల నుండి ఎల్లమ్మ తల్లి కాపాడాలని ఆకాంక్షించారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ్టి నుండి మొదలైన ఆషాడ బోనాలు వచ్చే నెల 4వ తేదీ వరకు జరగనున్నాయి.



# సీఎం రేవంత్ మరో కీలక నిర్ణయం

**హైదరాబాద్, 7(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే ప్రాజెక్టులపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా గోదావరి, కృష్ణ పరివాహక ప్రాంతాల్లో అర్ధాంతరంగా ఆగిపోయిన ఆరు సాగు నీటి ప్రాజెక్టులపై సీఎం రేవంత్ ఆరా తీశారు. ఈ క్రమంలోనే కృష్ణా, గోదారి బేసిన్‌లో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని, ఇప్పటికే నిధులు ఖర్చు పెట్టిన ప్రాజెక్టులను త్వరగా రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టులను వినియోగంలోకి తీసుకురావాలని నిర్ణయించారు. గోదారి బేసిన్‌లో ఉన్న నీలం వాగు, పింప్రి ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్ఎర్ఎస్పీ స్టేజ్-2, సదర్మట్ ప్రాజెక్టులు సైతం త్వరగా కంప్లీట్ చేయాలని ఆదేశించారు. 2025 మార్చి నాటికి వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని డెడ్ లైన్ పెట్టారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే నిర్మల్, ఆదిలాబాద్, సూర్యాపేట, వరంగల్, జనగామ, భూపాలపల్లి, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు నీరు అందుతుందని తెలిపారు. కాగా, ఈ ప్రాజెక్టులకు పూర్తికి దాదాపు రూ.221 కోట్లు ఖర్చు చేస్తే.. 48 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వొచ్చని నీటి పారుదల శాఖ అంచనా వేసింది.

## నా భర్త రియల్ హీరో: స్మృతీసింగ్



**ఢిల్లీ,7(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రపతి భవన్ లో శుక్రవారం కేంద్ర, రాష్ట్ర సాయుధ దళాలకు చెందిన సిబ్బందికి సాహస పురస్కారాల ప్రధానంలో భాగంగా ఉగ్రవాదులు, మావోయిస్టులతో వీరోచితంగా పోరాడిన సైనికులు, పోలీసులతోపాటు ఆ క్రమంలో అమరులైన జవాన్లు, పోలీసుల సేవలను గుర్తిస్తూ కేంద్రం గ్యాలంట్రీ అవార్డులతో సత్కరించింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మొత్తం 36 సాహస పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో స్మృతీసింగ్ ఒకరు. పెళ్లయిన ఐదు నెలలకే దేశ సేవలో ఉన్న భర్త కెప్టెన్ డాక్టర్ అన్షుమన్ సింగ్ ను ఆమె కోల్పోయారు. కశ్మీర్ లోని సియాచిన్ లో సహచర సైనికులను అగ్నిప్రమాదం బారి నుంచి కాపాడే క్రమంలో అసువులుబాసిన అన్షుమన్ సింగ్ కు మరణానంతరం కేంద్రం శాంతి సమయంలో ఇచ్చే దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారం కీర్తి చక్రకు ఎంపిక చేసింది. భర్త తరఫున ఆయన సతీమణి స్మృతీసింగ్ తన అత్తగారు మంజూసింగ్‌తో కలిసి వచ్చి భావోద్వేగం


వివరాలు 2లో



## బోనమెత్తిన గోల్కొండ ఖిల్లా



**హైదరాబాద్, 7(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రఖ్యాత గోల్కొండ కోటలో ఆషాడ బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈరోజు ఉదయం ఐదున్నర గంటలకు రాష్ట్ర కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి గోల్కొండ కోటకు భక్తులు భారీగా తరలివచ్చారు. పోతరాజుల పూనకాలతో గోల్కొండ కోట మారుమోగుతోంది. ఈ నేపథ్యంలో గోల్కొండ కోటలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మధ్యాహ్నం జగదాంబికా మహంకాళి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊరేగింపుగా కోటపైకి తీసుకెళ్లనున్నారు. ఇప్పటికే వేలాదిమంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో జగదాంబికా మహంకాళి అమ్మవార్లను వేడుకుంటున్నారు.

## కేసీఆర్ సంచలన నిర్ణయం...

### ఇక నుండి బీఆర్ఎస్ పార్టీలో యువతకు పెద్దపీట




**హైదరాబాద్, 7(పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై ఈ ఏడాది జనవరిలో ఉమ్మడి జిల్లాలవారీగా విశ్లేషణ చేపట్టిన గులాబీ దళం.. ఇటీవలి లోక్ సభ ఎన్నికల్లోనూ ఓడిపోవడంపై లోతుగా విశ్లేషణ జరిపింది. పార్టీ నాయకులు, కేడర్ తోపాటు వివిధ సంస్థలు, వర్గాల నుంచి అందిన నివేదికలు, సమాచారాన్ని క్రోడీకరించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొందరు కీలక నేతలతో సారాంశాన్ని పంచుకున్నారు. దశాబ్దకాలంగా పార్టీ, పాలనాపరంగా దొర్లిన తప్పులు, పొరపాట్లకు సంబంధించి ఈ నివేదికల ద్వారా అనేక సూచనలు అందినట్లు సమాచారం. మరోవైపు జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో చోటుచేసుకొనే మార్పులు, బీఆర్ఎస్ భవిష్యత్తు ఎలా ఉండబోతోందనే కోణంలోనూ కేసీఆర్ పార్టీ


వివరాలు 2లో


## ఒక్క అమెరికాకే రూ.67 వేల కోట్ల ఫార్మా ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, 7(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్ గతేడాది 1.83 లక్షల కోట్ల విలువైన ఫార్మాసుటికల్ ఉత్పత్తులను ఎగుమతి చేసిందని, ఇందులో 35 శాతం.. అంటే రూ.67 వేల కోట్ల విలువైన ఉత్పత్తులను ఒక్క అమెరికాకే ఎగుమతి చేసినట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారతీయ ఫార్మాసుటికల్ ఉత్పత్తులు నాణ్యతలో, అన్ని విధాల బెస్ట్ అని దీనిద్వారా రుజువవుతోందన్నారు. హైటెక్స్‌లో ఆదివారం జరిగిన ఇండియన్ ఫార్మాసుటికల్ కాంగ్రెస్ 73వ సమావేశానికి కిషన్ రెడ్డి హాజరై మాట్లాడారు. హైదరాబాద్‌ను ఫార్మసీ హబ్‌గా మార్చడంపై ఆయన ధన్యవాదాలు తెలిపారు. దేశ ఎగుమతుల్లో ఫార్మా ఉత్పత్తులే ఐదో అతి పెద్ద కమాడిటీ అని ఆయన పేర్కొన్నారు. ఎగుమతుల్లో 5 శాతం కన్న ఎక్కువ వాటా ఫార్మా రంగానిదేనని కొనియాడారు. కరోనా కష్టకాలంలో దేశం యుద్ధ ప్రాతిపదికన వ్యాక్సిన్ తయారు చేసి యావత్ ప్రపంచానికి అందజేసిందన్నారు. భారతదేశం దాదాపు 75 మిలియన్ డోసుల వ్యాక్సిన్‌ను 94 దేశాలు, ఐక్యరాజ్య సమితికి చెందిన రెండు ఎంటీటీలకు అందజేయడంతో భారత్ విశ్వబంధుగా ప్రపంచంలో కీర్తిపొందిందన్నారు. వికసిత్ భారత్ లక్ష్య సాధన కోసం ఫార్మా పరిశ్రమ మద్దతు చాలా అవసరమని కిషన్ రెడ్డి తెలిపారు. 2027 నాటికి భారత్ ను ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చేయాలని ప్రధాని మోడీ అడుగులు వేస్తున్నారన్నారు. ప్రస్తుతం దేశంలో 74 ఆపరేషనల్ విమానశ్రయాలు ఉన్నాయని, రవాణా, హైవే బడ్జెట్ కేటాయింపులు చూస్తే 2014 తర్వాత 500 శాతం పెరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. నేషనల్ హైవే నెట్ వర్క్ 2014 లో 91,287 కిలోమీటర్లు ఉంటే ఇప్పుడు లక్షన్నర కిలోమీటర్లకు.. అంటే 60 శాతం పెరిగిందని వివరించారు. దేశ విద్యుత్ డిమాండ్ 2013-14 లో 136 గిగా వాట్స్ ఉంటే.. 2023 నాటికి 244 గిగా వాట్స్.. అంటే 508 శాతం పెరిగిందని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ మౌలిక సదుపాయల వల్ల ఫార్మా వంటి రంగాల్లో మరింత వృద్ధి సాధ్యమవుతుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం కాలం చెల్లిన 1,562 చట్టాలను రద్దు చేసిందన్నారు. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించడానికి రూ.15 వేల కోట్లను కేటాయించిందని తెలిపారు. రాబోయే బల్క్ డ్రగ్ పార్కులో కామన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ని పెంచడానికి మోడీ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆరోగ్యరంగంపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల మెడికల్ కాలేజీలు పెరిగాయన్నారు. దేశవ్యాప్తంగా 2014లో 388 ఉంటే ఇప్పుడు 706కుపైగా ఏర్పాటు చేసినట్లు కిషన్ రెడ్డి తెలిపారు. అంటే 82 శాతం పెరిగాయన్నారు. ఎంబీబీఎస్ సీట్లు112 శాతం పెరిగాయన్నారు. 2014లో 51,348 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే అవి ఇప్పుడు ఒక లక్ష 9 వేలకు పెరిగాయని పేర్కొన్నారు. పీజీ సీట్లు కూడా 127 శాతం పెంచినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా ఫార్మా యూనివర్సిటీ ఏర్పాటుపై ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటుకు తనవంతు ప్రయత్నం చేస్తానని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.

# జగన్‌కు మళ్లీ అధికారంపై తేల్చేసిన చంద్రబాబు..!!

**హైదరాబాద్, 7(పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీ, తెలంగాణ రాజకీయాల గురించి ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. తెలంగాణ గడ్డపై టీడీపీకి పునర్వైభవం వస్తుందని, ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు అని అన్నారు. తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుందని, తెలుగు జాతి అనేక సంక్షోభాలు ఎదుర్కొందన్నారు. రాజకీయంగా అనేక సంక్షోభాలు ఎదు ర్కొందని, ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుంటూ టీడీపీ ఎదిగిందన్నారు.

### భూస్థాపితం చేస్తాం

ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టీటీడీపీ క్యాడర్‌తో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న చంద్రబాబు ఏపీలో మూడు పార్టీల కూటమి ప్రభుత్వం గురించి వివరించారు. 2019 తర్వాత ఏపీలో విధ్వంస ప్రభుత్వం వచ్చిందన్న ఆయన విభజన వల్ల జరిగిన నష్టం కంటే ఏపీలో వైసీపీ పాలన వల్ల జరిగిన నష్టమే ఎక్కువ జరిగిందని ధ్వజమెత్తారు. కొంత మంది తనను తిరిగి పాత ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారని.. ఈ ఎన్నికలతో అడ్రస్ లేకుండా పోయిన ఆ పార్టీ..ఆ భూతంను రాజకీయంగా పూర్తిగా భూస్థాపితం చేస్తామని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

### నాటి చంద్రబాబును చూస్తారు

దేశంలో అన్ని రాష్ట్రాలకంటే తెలంగాణ తలసరి ఆదాయం ఎక్కువని ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించే బాధ్యత తనదని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ఏపీ తలసరి ఆదాయం రూ. 2,19,518 అని చెప్పారు. తెలుగువారు గ్లోబల్ సిటిజన్స్‌గా ఉండాలని




కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో రాజులు లేరని, విర్రవీగితే ప్రజలు శిక్షిస్తారని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు ప్రజలకు సేవకులని పెత్తందారులు కాదని వ్యాఖ్యానించారు. 2024లో 1995 సీబీఎన్?ను చూస్తారన్న చంద్రబాబు, అప్పుడు ఎలా పనిచేశానో ఇప్పుడు అలానే చేస్తానని పేర్కొన్నారు.

### కలిసి పని చేస్తాం

తెలంగాణలో కాంగ్రెస్, ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయని పార్టీల సిద్ధాంతాలు వేరుగా ఉన్నప్పటికీ తెలుగుజాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామని తెలిపారు. తెలంగాణలో నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికామని..తన తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ అభివృద్ధిని కొనసాగించాయన్నారు. విభజన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవటంతో..తన చొరవను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి మరోసారి కృతజ్ఞతలు చెప్పారు. తెలుగురాష్ట్రాల మధ్య ఐకమత్యం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణను మరోస్థాయికి తీసుకెళ్లేఅవకాశంఇక్కడిపాలకులకుఉందనిచంద్రబాబు వివరించారు.

## రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేసీఆర్ వార్నింగ్...



**హైదరాబాద్, జులై 07(పిసిడబ్ల్యూ న్యూస్):** చంద్రబాబు నాయుడు తెలంగాణపై ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఇంచ్ భూమి కూడా వదలం ఒక్క రూపాయి కూడా వదలం.. రేవంత్ రెడ్డి నా శిష్యుడే అనుకుంటే అది మీ వ్యక్తిగతం చంద్రబాబు కానీ తెలంగాణ ప్రజల నాలుకోట్ల జనాభా ఉన్నది చంద్రబాబు నాయుడు రేవంత్ రెడ్డి ఇద్దరు బిజినెస్ లు చేసుకోవచ్చు ..కానీ తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ కు ఎలాంటి హక్కు ఏ సమస్యలు వచ్చినా వదిలే ప్రసక్తే లేదు ఇద్దరు ముఖ్యమంత్రులు కావచ్చు కానీ ఉద్యమం చేసిన తెలంగాణ సాధించిన కథానాయకుడు సింహం కేసీఆర్ రెస్ట్ తీసుకుంటున్నారు సింహం మళ్లీ వస్తాడు తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్కు ఎన్ని తీసుకెళ్లిన మళ్లీ మిత్తితో సహా వసూలు చేస్తాడు తెలంగాణ రథసారథి కేసీఆర్.

## కేసీఆర్ సంచలన నిర్ణయం...

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య నేతలతో ఇప్పటికే లోతుగా చర్చించారు. సంస్థాగతంగా దిద్దుబాటు చర్యలు ప్రారంభించిన అధినేత కేసీఆర్.. ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన నేతలకు పార్టీ బాధ్యతలు.. పార్టీ జిల్లా, రాష్ట్ర కమిటీల్లో ప్రధాన పదవులు వారికే..ఉద్యమంలో అండగా నిలిచిన ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి వర్గాలతో తిరిగి దోస్తీకి కసరత్తు.. ఇప్పటికే కొందరితో సమావేశమై చర్చిస్తున్న పార్టీ కీలక నేతలుదీనిపై వచ్చే నెలలో ఘనంగా పార్టీ ఆవిర్భావ సభ నిర్వహించే యోచనలో కేసీఆర్.

## విలువలు, నిజాయితీ లేని పార్టీ బీఆర్ఎస్: మంత్రి జూపల్లి



**హైదరాబాద్, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీజేపీకి పార్లమెంటులో కేసీఆర్ అనేక అంశాల్లో మద్దతు ఇచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. ప్రతి సందర్భంలో రాజకీయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "రాష్ట్రంలోని 16 ఎంపీ సీట్లు గెలిచి కేసీఆర్ ప్రధాని అవ్వాలని కలలు కన్నారని అన్నారు. కేసీఆర్ మంచిగా పరిపాలిస్తే కాంగ్రెస్కు ప్రజలు ఎందుకు అధికారం ఇచ్చారు? ప్రజలు ఎక్కడైనా తప్పు చేస్తారా?ఇచ్చిన హామీలను కేసీఆర్ అమలు చేశారా? దళితుడిని సీఎం చేస్తానని కేసీఆర్ సీఎం అయ్యారు. రాహుల్గాంధీని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నేతలకు ఉందా? విలువలు, నిజాయతీ లేని పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ చాలా నియోజకవర్గాల్లో డిపాజిట్లు కోల్పోయింది" అని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు.

## నా భర్త రియల్ హీరో: స్మృతీసింగ్

(మొదటి పేజీ తరువాయి)

మధ్య రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ద్రౌపదీ ముర్ము ఆమెను భుజం తట్టి ఓదార్చారు. ఈ క్రమంలో స్మృతీసింగ్ మాట్లాడుతూ.. గతేడాది జూలై 18న ఇరువురం ఫోన్లో సుదీర్ఘంగా మాట్లాడుకున్నాం.వచ్చే 50 ఏళ్లపాటు ఎలా జీవించాలో కలలుకన్నాం. కానీ 19న ఉదయం ఆయన లేరన్న దుర్వార్త వచ్చింది. మొదట నమ్మలేకపోయా. ఇప్పుడు నా చేతిలో కీర్తి చక్ర పురస్కారం ఉన్నందున ఇది నిజమే అనిపిస్తోంది. కానీ నా భర్త రియల్ హీరో. ఇతర సైనిక కుటుంబాలను కాపాడేందుకు ఆయన ప్రాణాన్ని అర్పించారు' అంటూ స్మృతీసింగ్ భావోద్వేగానికి గురవుతూ చెప్పారు.



# వాహనదారులు తస్మాత్ జాగ్రత్త

**హైదరాబాద్, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ట్రాఫిక్ నిబంధనలు మరింత కఠినతరం అయ్యాయి. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించితే.. ఇష్టమొచ్చినట్లు వాహనం నడుపుతామంటే ఇక కుదరదు. రూల్స్ అతిక్రమించి రోడ్లపై వాహనాలు నడిపోతే ఇక నుంచి జేబుకు పెద్ద కన్నం పడుతుంది. అతిగా రూల్స్ అతిక్రమిస్తే జైలుపాలు కూడా అయ్యే పరిస్థితి రావొచ్చు. లేదా లైసెన్స్ రద్దు కావొచ్చు. కొత్త ట్రాఫిక్ రూల్స్ ఇవే... సాధారణ నేరం – మునుపటి జరిమానా: రూ.100 –



ప్రస్తుత జరిమానా: రూ.500 రెడ్ లైట్ ఉల్లంఘన – మునుపటి జరిమానా: రూ.100 – ప్రస్తుత జరిమానా: రూ.500 అథారిటీ ఆదేశాలను ధిక్కరించడం – మునుపటి జరిమానా: రూ.500 – ప్రస్తుత జరిమానా: రూ.2,000 లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ – మునుపటి జరిమానా: రూ.500 – ప్రస్తుత జరిమానా: రూ.5,000 అతివేగం – మునుపటి జరిమానా: రూ.400 – ప్రస్తుత జరిమానా: రూ.1000 ప్రమాదకరమైన డ్రైవింగ్ – మునుపటి జరిమానా: రూ.1000 – ప్రస్తుత జరిమానా: రూ.5,000 డ్రంక్ అండ్ డ్రైవ్.. – మునుపటి జరిమానా: రూ.2000 – ప్రస్తుత జరిమానా: రూ.10,000 రేసింగ్, స్పీడింగ్ – మునుపటి జరిమానా: రూ.500 – ప్రస్తుత జరిమానా: రూ.5,000 హెల్మెట్ ధరించకపోవడం – మునుపటి జరిమానా: రూ.100 – ప్రస్తుత జరిమానా: రూ.1000 ం మూడు నెలలకు లైసెన్స్ రద్దు సీట్బెల్ట్ ధరించకపోవడం – మునుపటి జరిమానా: రూ.100 – ప్రస్తుత జరిమానా: రూ.1000 అత్యవసర వాహనాలను అడ్డుకుంటే.. – మునుపటి జరిమానా: నిర్దిష్ట జరిమానా లేదు – ప్రస్తుత జరిమానా: రూ.10,000 బైక్పై ట్రిపుల్ రైడింగ్ – ప్రస్తుత జరిమానా: రూ.1,200 ద్విచక్ర వాహనాలపై ఓవర్లోడ్ – మునుపటి జరిమానా: రూ.100 – ప్రస్తుత జరిమానా: రూ.2,000 ం మూడు నెలలకు లైసెన్స్ రద్దు. ఇన్సూరెన్స్ లేకుండా డ్రైవింగ్ – మునుపటి జరిమానా: రూ.1,000 – ప్రస్తుత జరిమానా: రూ.2,000

# ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ







**సంగెం, జులై 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగెం మండలం నల్లబెల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు పురస్కరించుకున్న సందర్భంగా గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ కలిసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎస్సి ఎస్టి బీసి వర్గాల ప్రజలు నాయకులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీలలో ఉండే 59 ఉపకులాలకు విద్యా ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాలలో జనాభా తమాషా ప్రకారం సమాన వాటా ఉండాలని 1994 జులై 07న ప్రకాశం జిల్లా ఈదిమూడి అనే గ్రామంలో 20 మంది యువకులతో మొదలుపెట్టిన ఉద్యమం అంచలంచలుగా గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు గుర్తింపు పొంది మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి( ఎమ్మార్పీఎస్)మాదిగ, ఉపకులాల ప్రజల కోసం ఏర్పాటు చేసుకున్న సంఘమైనప్పటికీ మందకృష్ణ మాదిగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్బండ వర్గాల ప్రజల కొరకై ఆరోగ్యశ్రీ,వృద్ధుల వితంతువుల పెన్షన్ల పెంపు, వికలాంగుల పెన్షన్ల పెంపు,తెల్ల రేషన్ కార్డు బియ్యం కోటా పెంపు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కాపాడుకోవటం మహిళలపై జరిగే అత్యాచారాలను అరికట్టడం కొరకై 39 ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడం,ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ సబ్బండ వర్గాల ప్రజల కొరకై ఉపయోగపడే అనేక సంక్షేమ సాధించి పెట్టిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని మాట్లాడారు.దానిలో భాగంగా నల్లబెల్లి గ్రామంలో సబ్బండ వర్గాల కులస్తులతో ఘనంగా 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకను నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో.... మాజీ సర్పంచ్ లు మామిడాల సుదర్శన్,కొట్టం రాజు,మామిడాల నవీన్ కుమార్,మాజీ ఎంపీటీసీ, పొన్నల వీర భద్రయ్య,కట్ల నరేష్,గ్రామ పెద్దలు మెర్గు సదానందం, గాజె మల్లారెడ్డి, గాజే జనయ్య, ఏడాకుల సంపత్, బైరి సాంబయ్య,మామిడాల మురళీ,భూక్యా వెంకన్న మామిడాల వెంకటేష్,ఇంద్రసేనా,వేల్పుల సుధాకర్, మామిడాల ప్రభాకర్, కాగితాల భిక్షపతి,శ్రావణ్, మడికంటి కుమారస్వామి, మామిడాల పాణి,కృష్ణ, రవీందర్,ప్రవీణ్,కుమార్,వినీల్,మధు,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతో మంత్రి తుమ్మల భేటీ.. ఏపీ సీఎంకు కీలక రిక్వెస్ట్..!



**హైదరాబాద్, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధితో ముందుకు పోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిశారు.రెండు రాష్ట్రాలకు మేలు చేకూర్చే జాతీయ రహదారులు, జల వనరులు, రైల్వే లైన్లపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. పట్టిసీమ నుంచి ప్రకాశం బ్యారేజ్కు, అక్కడ నుంచి పులిచింతల నాగార్జున సాగర్కు గోదావరి జలాలు తరలింపు భవిష్యత్లో కీలకమని ఏపీ సీఎంకు తుమ్మల వివరించారు. పట్టిసీమ టూ పులిచింతల లింక్తో శ్రీశైలం నీళ్ళు ద్వారా రాయలసీమకు సాగు నీటి కష్టాలు తీరుతాయన్నారు. దీని వలన తెలంగాణకూ మేలు జరుగుతుందన్నారు.సత్తుపల్లి టూ కోవ్వూరు రైల్వే లైన్కు చొరవ చూపాలని కోరారు. పెనుబల్లి టూ కొండపల్లి రైల్వే లైన్ పనులు పూర్తయితే ఇరు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకరమని తుమ్మల స్పష్టం చేశారు. రైల్వే లైన్తో బొగ్గు రవాణాతో పాటు పుణ్య క్షేత్రాలు సందర్శించే భక్తులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. మరోవైపు కొత్తగూడెం టూ పెనుబల్లి రైల్వే లైన్ పూర్తయిందని, దీనికి ఏపీకీ లింక్ చేసేందుకు దృష్టి పెట్టాలని తుమ్మల స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా విడిపోయినా అభివృద్ధిలో కలసి సాగాలని రిక్వెస్ట్ చేశారు. జల వివాదాలు లేకుండా రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో సాగేందుకు చంద్రబాబు అనుభవం ఎంతో దోహదం చేస్తుందన్నారు. భద్రాచలం ఐదు గ్రామాల విలీనం ఆవశ్యకతపై చంద్రబాబు కు వివరించినట్లు తెలిపారు.

# ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు మనదేశం

- అన్ని సంస్కృతులను గౌరవించే గొప్ప సంస్కృతి మనది
- ఇస్కాన్ ఆధ్యాత్మిక సేవలు అభినందనీయం8 గవర్నర్ రాధాకృష్ణన్



**మేడ్చల్ టౌన్, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆధ్యాత్మికతకు మన దేశం పుట్టినిల్లుగా మారిందని, ఫలితంగా ప్రతీ ఒక్కరు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని గవర్నర్ రాధాకృష్ణన్ అన్నారు.మేడ్చల్ మండలం డబీల్పూర్లో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్వామిజగన్నాథ రథయాత్ర ముగింపు కార్యక్రమానికి గవర్నర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పుణ్యక్షేత్రాలకు పుట్టినిల్లు మన దేశమన్నారు. ప్రపంచంలోని అన్నిమతాల సంస్కృతులను, ఆచారాలకు సముచిత స్థానం కల్పించి వాటిని గౌరవిస్తున్నామన్నారు.ప్రపంచంలోని అన్ని సంస్కృతులను గౌరవించే గొప్ప సంస్కృతి మనదని తెలిపారు. మన పూర్వీకులు మనకు వారసత్వంలో ఇచ్చిన గొప్ప ఆస్తి మన సంస్కృతి అన్నారు. నేటి తరానికి వన సంస్కృతి గురించి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన చరిత్రను, సంస్కృతులకు చిహ్నంగా ఉండే ఆలయాలను మనం కాపాడుకోవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం, యాదాద్రి ఆలయాల గొప్పతనం ఇక్కడి సంస్కృతులకు చిహ్నాలని తెలిపారు. ఇస్కాన్ సంస్థ వారు ఆధ్యాత్మికతను పెంపొందించే దిశగా ప్రపంచ వ్యాప్తంగా తమ సేవలను విస్తరించడం అభినందనీయమన్నారు. మన సంస్కృతి గొప్పతనాన్ని చాటే ఆధ్యాత్మిక గ్రంథాలను ప్రపంచంలోని పలు భాషల్లో ప్రచురించి అందరికి తెలియజేసే ప్రయత్నం ఇస్కాన్ సంస్థ చేయడం అభినందనీయమన్నారు. మనదేశ ఆధ్యాత్మిక మంత్రోచ్ఛరణలు, భగవద్గీత సారాంశాలను ఇతర ఆధ్యాత్మిక గ్రంథాల గురించి ఆధునిక పద్ధతుల్లో అందరికీ తెలియజేయడానికి ప్రయత్నించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఆధ్యాత్మిక కార్యకలాపాలతో పాటు సామాజిక కార్యక్రమాలు చేసి ప్రజలకు సేవలందించడం అభినందనీయమన్నారు. దేశవ్యాప్తంగా సామాజిక, ఆధ్యాత్మిక సేవలు అందించే సంస్థల్లో ఇస్కాన్ సంస్థ ఒకటి కావడం ప్రశంసనీయమన్నారు. సంస్థ ప్రారంభించిన అతి తక్కువ కాలంలో ప్రపంచ దేశాల్లో తమ సేవలు విస్తరించడం ఇస్కాన్ సంస్థ గొప్పతనాన్ని చాటుతుందన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఇస్కాన్ సంస్థవారు డబీల్పూర్ గ్రామంలోని ఇస్కాన్ ఆలయం నుంచి మేడ్చల్ పట్టణం వరకు పెద్దఎత్తున రథయాత్రను నిర్వహించారు. పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్రావు, మేడ్చల్ మల్కాజ్గిరి రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్రెడ్డి, బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ మోహన్రెడ్డి, దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, కొండం ఆంజనేయులు. ఇస్కాన్సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గాండ్ల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి: వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య







**హనుమకొండ ప్రతినిధి, జులై 7(పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి గాండ్ల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం హన్మకొండ అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన అఖిల గాండ్ల తెలికుల రాష్ట్ర మహిళా కమిటీ ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. అఖిల గాండ్ల తెలికుల రాష్ట్ర మహిళా కమిటీ ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. మహిళా సాధికారతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో సైతం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహిళ ప్రతినిధులు ఎక్కువగా ఉన్నారని, మహిళల సమస్యలన్నీ పరిష్కరించబడతాయని స్పష్టం చేశారు. గాండ్ల కార్పొరేషన్ ఏర్పాటు విషయం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నల్లా స్వరూప రాణి, అఖిల గాండ్ల తెలికుల రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొల్లెపల్లి అన్నపూర్ణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**హసన్‌పర్తి, జులై 07(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మహా జన సోషలిస్టు పార్టీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ నాయకులు ఎమ్మార్పీఎస్ హసన్పర్తి మండల ఇన్చార్జి వేల్పుల సూరన్న మున్నూరు కాపు పాల్గొని జెండా ఆవిష్కరణను నిర్వహించడం జరిగింది అంతేకాకుండా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994 జులై 7న ప్రకాశం జిల్లా నాగులుప్పులపాడు మండలంలోని ఈదుముడి అనే గ్రామంలో 20 మందితో పురుడుబోసుకున్న ఉద్యమం ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా 30 సంవత్సరాలు ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం చేసిందని అంతేకాకుండా సబ్బండ కులాల కోసం అనేకమైన సామాజిక కార్యక్రమాలు చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని అన్నారు ఈ తెలుగు రెండు రాష్ట్రాలలో గుండె జబ్బులతో బాధపడుతున్న నిరుపేదలకు ఆరోగ్యశ్రీ పథకాన్ని అందించినది వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు పింఛన్లు ఇప్పించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమేనని అన్నారు ఎస్సీ ఎస్టీ ప్రమోషన్ల రిజర్వేషన్లు సాధించింది కూడా దండోరా ఉద్యమేనని అన్నారు 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటానికి మద్దతుగా నేనున్నాను మాదిగల పక్షాన అంటూ ఈ దేశ 16వ ప్రధానమంత్రి అయిన గౌరవ నరేంద్ర మోడీ మన మాదిగల బహిరంగ సభకు వచ్చి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను సుప్రీంకోర్టు ద్వారా విచారణ వేగవంతం చేయించి మాదిగల ఆత్మగౌరవ చిరకాల స్వప్నమైన ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ ను సుప్రీంకోర్టు ద్వారా మీకు అందిస్తానని మాట ఇవ్వడం జరిగిందని అన్నారు.పాల్గొన్నవారు మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎల్కాతుర్తి మండల ఇన్చార్జి పుట్ట రవి మాదిగ ఆరేపల్లి పవన్ మాదిగ మేకల రమేష్ మాదిగ హసన్పర్తి గ్రామ అధ్యక్షులు ఆకునూరి సురేందర్ మాదిగరేణిగుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ బొక్క సాంబరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ దేవన్నపేట గ్రామ అధ్యక్షుడు నందిపాక అరవింద్ మాదిగ నమిన్ల సూర్య మాదిగఎం ఇ ఎఫ్ మండల అధ్యక్షులు జన్ను లక్ష్మణ్ మాదిగ తాళ్ల సంపత్ మాదిగ గొర్రె తిరుపతి మాదిగ దామర చిరంజీవి మాదిగ రాజారపు స్మారత్ మాదిగ బోడ సాంబయ్య మాదిగ గడిపి శివ మాదిగ ఆరేపల్లి సుమన్ మాదిగ తాళ్ల తిరుపతి మాదిగ తాళ్ల ప్రేమ మాదిగ ఇమ్మడి ఎల్ల స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- ఆత్మీయ పలకరింపులు ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్న(2004-2005)బ్యాచ్ పూర్వ విద్యార్థులు






**సంగెం, జులై 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా సంగెం మండలం ముమ్మిడివరం గ్రామంలో ఉన్న సిద్ధార్థ హై స్కూల్ లో 2004–2005 పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు10 మంది ఉపాధ్యాయులతో ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉదయం హైస్కూల్లో ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. సరిగ్గా 20 సంవత్సరాల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు. నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, ఆనాడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు ప్రధానోపాధ్యాయులు కోటగిరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు తీగారపు సుధాకర్, లెంకలపల్లి మొగిలి, చంద్ర స్వామి, చంద్రమౌళి,కొనుకటి మొగిలి, దుడ్డే వెంకటేశ్వర్లు పెళ్లి కుమారస్వామి ,తదితరులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. నాటి ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు .సుమారు 40 మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. సాయంత్రం వరకు తోటి విద్యార్థులతో గడిపారు. ఇక నుంచి టచ్లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్ఫోన్లలో బంధించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి ని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే బాధిత రైతులను ఆదుకోవాలి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపి కడియం కావ్యను కలిసిన బాధిత రైతులు




**హనుమకొండ ప్రతినిధి, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి,హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల మీదుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే జాతీయ రహదారిని ఆపుటకు కృషి చేయాలని కోరుతూ ఆదివారం ఉమ్మడి జిల్లా రైతులు రాష్ట్ర మాజీ మంత్రి కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య ను కలిసి వారి స్వగృహంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు.గత నాలుగు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వ అధికారులు జాతీయ రహదారి నిర్మాణం కోసం రైతుల పంట పొలాల్లో సర్వేలు చేసి హద్దులు ఏర్పాటు చేస్తుండగా అడ్డుకున్నామని, అయినప్పటికీ బలవంతపు భూసేకరణ చేపడుతున్నారని ఎంపీ ఎమ్మెల్యేకి తెలియజేశారు. తరతరాలుగా వ్యవసాయ వృత్తిగా జీవనం సాగిస్తున్న మా రైతు కుటుంబాలకు ఈ భూములు పోతే బ్రతికే దిక్కేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే ను రద్దు చేసి బ్రౌన్ ఫీల్డ్ రోడ్డు గా మార్చాలని వారు కోరారు. భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి 10 కోట్ల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని టోల్ గేట్ ద్వారా వచ్చే ఆదాయంలో నష్టపోయిన రైతులకు 70% వాటా ఇవ్వాలని వారు కేంద్ర ప్రభుత్వమును డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయి మాకు న్యాయం చేయాలని ఎంపీ, ఎమ్మెల్యేను వారు కోరారు. జరగబోవు పార్లమెంటు సమావేశాల్లో దీని గురించి చర్చించడానికి పార్టీ నాయకులు పార్లమెంటు ప్రతిపక్ష పార్టీ నాయకులు రాహుల్ గాంధీని, రాష్ట్ర ముఖ్యమంత్రిని కూడా కల్పించాలని వారిని కోరగా అంగీకరించారని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో బి రామచంద్ర రావు బి రాజి రెడ్డి నల్లపు దేవేందర్ మంద సంధ్య అయిలి సాంబయ్య దమ్మిశెట్టి నరసింగం అబ్బా డి రవీందర్ రెడ్డి పాపిరెడ్డి స్వప్న బాసు తదితరులు ఉన్నారు.

# ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డిని సన్మానించిన ఆర్కే వెంకటేష్

- తెలంగాణ పిఆర్టియు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రావులకర్ వెంకటేష్ (ఆర్కే)



**హనుమకొండ ప్రతినిధి, జూలై 7(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ లో భాగంగా ఎలుకతుర్తి మండలంలోని జిలుగుల గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా రవీందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని రవీందర్ రెడ్డిని, తెలంగాణ పిఆర్టియు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి (ఆర్కే) మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్కే వెంకటేష్ మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాల రెండవ విడుత నిధులు విడుదల చేయాలని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఒక్కో విద్యార్థికి 150 గ్రాముల రైస్ సరిపోవటం లేదని, దానిని 200 గ్రాములకు పెంచాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని, 317 జీవో బారిన పడిన ఉపాధ్యాయ ఉద్యోగులకు సొంత గమ్మే స్థానాలకు చర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బదిలీలలో వివిధ స్థానాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు రిలీవర్ వచ్చే విధంగా చర్యలు తీసుకొని, అన్ని పాఠశాలలో 20 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు ఇద్దరేసి ఉపాధ్యాయులు ఉండే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, ప్రస్తుతం ప్రతి 5,6 మండలాలకు ఒక మండల విద్యాధికారి ఉండటం వలన, పర్యవేక్షణ లేక విద్యా వ్యవస్థ ఉంటూ పడే అవకాశం ఉంది కాబట్టి, పూర్తిస్థాయిలో ప్రతి మండలానికి ఒక్కో మండల విద్యాధికారిని నియమించాలన్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో ప్రతి శనివారం 'వన మహోత్సవం" నిర్వహించే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ పిఆర్టియు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల కార్ వెంకటేష్ (ఆర్కే) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

**పరకాల, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ వేడుకలను ఆదివారం స్థానిక బస్టాండ్ కూడలిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, పరకాల మండల ఇన్చార్జ్ జిల్లెల్ల మురళి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత– రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ప్రకాశం జిల్లా ఈదురుమూడి అనే చిన్న గ్రామంలో 20 మందితో ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలై అంచలంచలుగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఏకైక కుల సంఘం ఎమ్మార్పీఎస్ అని అన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ కుల హైందవ్యానికి కట్టుబడి ఎన్ని అష్ట కష్టాల భరించి అనేక సంక్షేమ పథకాలను ఎమ్మార్పీఎస్ కు అందిస్తున్నందుకు మనకెంతో గర్వకారణం అని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ 60 సంవత్సరాల జన్మదిన వేడుకలతో పాటు సమాజంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ,అగ్రవర్ణాల పేద ప్రజల కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ, వృద్ధులు, వికలాంగుల ,వితంతువులు పెన్షన్ పెరుగుదల కోసం కృషి చేసిన గొప్ప మహానుభావులని అన్నారు. రాష్ట్ర సాధన కోసం అమరులైన కుటుంబాలకు 10 లక్షల పరిహారంతో పాటు ఇంటికో ఉద్యోగం ,నివాస స్థలం డిమాండ్ తో పాటు ఉద్యోగులకు ప్రమోషన్ల రిజర్వేషన్లు, ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కాపాడు కోసం చేసిన ఉద్యమం జిల్లా కేంద్రాల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టుల తోపాటు సంక్షేమ ఫలాలను అందించేందుకు ముందుకొచ్చిన చరిత్ర ఎంఆర్పిఎస్కే దక్కుతుందని అన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని పటిష్టపరుచుటకు రిజర్వేషన్లతో పాటు ఏబిసిడి వర్గీకరణ ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతూ అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక కుల సంఘం అని అన్నారు.



# ఆత్మకూరులో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఉపాధ్యక్షులు మంద రవి



**ఆత్మకూర్, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సీల వర్గీకరణ ఏకైక లక్ష్యమని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంద రవి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మంద రవి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా రవి మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్నామన్నారు. పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం బిల్లును ఆమోదిస్తుందని ఆయన ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు రాజీవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కోకిల లక్ష్మణ్, నత్తి వెంకట్, మంద రవి, మంద బిక్షపతి,నత్తి మహేందర్,జన్నారపు రమేష్ పాల్గొన్నారు.

# నా కుమారుడు చెక్క బాబు మరణంపై ఎలాంటి అనుమానం లేదు

**పరకాల, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):**నా పేరు చెక్క సరోజన భర్త మల్లయ్య (52) కులం ముదిరాజ్ వృత్తి కూలి పని ఊరు నాగారం, కూలి పని చేసి జీవనం కొనసాగిస్తూ ఉంటాను.. నాకు ఇద్దరు కొడుకులు హైదరాబాద్ మియాపూర్ లోని మెట్రో రైల్ డిపో లో ప్రైవేట్ సెక్యూరిటీగా గత తొమ్మిది సంవత్సరాలుగా పనిచేయుచున్నాడు, ఈ క్రమంలో నా చిన్న కొడుకు పేరు చెక్క బాబు (27) ఈనెల 5న డ్యూటీ కి వెళ్లి వస్తానని చెప్పి, తిరిగి రాలేదు, ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ కావడంతో, నేను నా పెద్ద కొడుకు చెక్కరాజు కలిసి మేము మా నాగారం గ్రామంలోని మా ఇంటికి వెళ్లి చూడగా, లోపల గడివే పెట్టి ఉండడంతో, మేము డోరు తీసి చూడగా నా చిన్న కొడుకు మంచం యొక్క నవారుతో దూలానికి ఉరివేసి కొని ఉన్నాడు. అయితే నా కొడుకు నాతో చాలాసార్లు నాన్న చనిపోవడం వలన నాకు, అన్నకు పెళ్లి సంబంధాలు రావడం లేదని లోలోపల కుమిలిపోయేవాడు,ఆత్మాన్యుతకు లోనై ఉరివేసుకొని చనిపోయాడని సరోజన తెలిపారు. నా కుమారుడు చావుపై మాకు గాని, నా కుటుంబ సభ్యులకు గానీ ఎలాంటి అనుమానాలు లేవని పోలీస్ స్టేషన్ లో అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులు ఆమె పేర్కొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**హనుమకొండ ప్రతినిధి, జులై 7 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం, మహాజన నేత మందకృష్ణ మాదిగ అన్న జన్మదిన వేడుకలు హంటర్ రోడ్ న్యూశాయంపేట మంద కృష్ణ మాదిగ అన్న స్వగ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఎస్పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ హాజరై జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంద కృష్ణ మాదిగన్న పెద్దన్న మంద ఇదయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు మంద రాజు మాదిగ, మాదిగ యువసేన జాతీయ నాయకులు చాతల శివ మాదిగ, ఎంఈఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంద చిన్నరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వినయ్ మాదిగ, ప్రణయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ న్యూశాయంపేట నాయకులు వసుకుల శ్రీకాంత్ మాదిగ, మంద రవి మాదిగ, మంద విశాల్ మాదిగ, మంద శ్యామ్ మాదిగ, సింగారపు సుశాంత్ మాదిగ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.






# ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డిని కలిసిన ఖమ్మం జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు



**ఖమ్మం, జులై 7 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ని మర్యాదపూర్వకముగా ఖమ్మం జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు మందా సంజీవరావు ఆధ్వర్యంలో దైవజనులతో కలిసి శాలువాతో సన్మానించడం జరిగినది . అదేవిధంగా ఎంపీ దృష్టికి ఖమ్మం క్రిస్టియన్ కమిటీ హాల్ విషయము మరియు రఘునాధపాలెం మండలం కమ్యూనిటీ హాల్ విషయమై మాట్లాడటం జరిగినది . అట్టి విషయంపై సానుకూలంగా స్పందించి రెవెన్యూ మంత్రి తో మాట్లాడతా అని చెప్పటం జరిగినదని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పాస్టర్ తెల్దర్ పల్లి రమేష్ , కొమ్ము బాబురావు , వెగ్గలం ఇమ్మానుయేలు , రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చల్లూరులో బిఆర్ఎస్, సీనియర్ నేత మృతి...





**హుజూరాబాద్, జులై 07(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గం, వీణవంక మండలం, చల్లూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ షకీల్ అనారోగ్యంతో మృతి చెందగా ఈ రోజు వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్.

# కాంబోడియాలో బందీగా ఉన్న యువకుడుని భారత్‌కి రప్పించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రామ్ నాధ్ సుధీర్ కేకన్

**బయ్యారం, జూలై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** కంబోడియా దేశంలో బందీగా చిక్కుకొని నన్ను రక్షించండంటూ , నన్ను భారత దేశానికి రప్పించి విముక్తి కల్పించాలని గత మే 27 ,28న పి సి డబ్ల్యూ కథనానికి , సామాజిక మాధ్యమాల్లో మున్షిఫ్ ప్రకాష్ వేడుకున్న వీడియోలకు తక్షణమే జిల్లా ఎస్పి రామనాధ్ సుధీర్ కేకన్ స్పందించి కాంబోడియాలో ఉన్న ఎంబసి అధికారులతో మాట్లాడి అతని యోగ క్షేమాలపై ఆరాతీసి అతనిని సేఫ్ జోన్ లో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అదే విదంగా గార్ల,బయ్యారం సిఐ రవికుమార్ గందపల్లిలోని బాదితుడి అన్న ప్రశాంత్, వారి బంధువులతో మాట్లాడి ధైర్యం కల్పించి భారత్ కు రప్పించే విదంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈనెల 6 న కాంబోడియా దేశం నుండి స్వదేశానికి తిరిగి రావడంతో వారి కుటుంబం ఆనందం వ్యక్తం చేశారు. బాదితుడు మరో రెండు రోజుల్లో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ని నేరుగా కలిసి కృతజ్ఞతలు,అభినంధనలు తెలుపనున్నట్లు ఫోన్ లో తెలిపారు.తన విముక్తి కి తోడ్పాటు అందించిన అందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు.



# 300 కోట్ల స్మార్ట్ సిటీ నిధుల్లో సునీల్ రావు 10 కోట్లు కమిషన్ తీసుకున్నారా..?

- కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు మేము 10 లక్షలు తీసుకున్నామా..?
- దీనిపై మున్సిపల్ కార్యాలయం ముందు బహిరంగ చర్చకు సిద్ధం..
- కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు




**కరీంనగర్, జులై 07(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాష్ మాట్లాడుతూ..నగరంలో అభివృద్ధి కుంటుపడుతుందని నిన్న మా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు నిన్న పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడడాన్ని మేయర్ సునీల్ రావు జీర్ణించుకోలేకపోతున్నారు. నగర అభివృద్ధిని చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు అని సునీల్ రావు అంటున్నారు వాస్తవానికి సునీల్ రావు అవినీతిని చూసి నగర ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులలో అవినీతి జరిగిందని బిఆర్ఎస్ పార్టీ మాజీ మేయర్, ఇతర కార్పొరేటర్లు ఫిర్యాదు చేసింది వాస్తవం కాదా అని కార్పొరేటర్ కాశెట్టి శ్రీనివాస్ ఫిర్యాదు పత్రాలను చూపిస్తూ ప్రశ్నించడం జరిగింది.స్మార్ట్ సిటీలో అవకతవకలు జరగలేదన్న విషయాన్ని సునీల్ రావు ప్రజల వద్దకు వచ్చి నిరూపించుకోవాలి.అధికారంలో ఉన్నప్పుడు నాడు ఎమ్మెస్సార్ వెంట టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గంగుల కమలాకర్ వెంట తిరిగి ఇప్పుడు బండి సంజయ్ తో అంటకాగుతున్న సునీల్ రావుకు రాజకీయ నీతి లేదని, శివారు గ్రామాల అభివృద్ధి కోసం స్మార్ట్ సిటీ నిధులను ఎందుకు వెచ్చించలేదని కాశెట్టి శ్రీనివాస్ ప్రశ్నించారు.ఎక్కడైతే అవినీతికి అవకాశం ఉంటుందో అక్కడ మాత్రమే స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు నిర్వహించారు అవినీతి సొమ్మును దండుకున్నారు. ఈ విషయంపై మున్సిపల్ గేటు ముందు బహిరంగ చర్చకు మేము సిద్ధంకమిషన్లు తీసుకోకుండా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని ప్రెస్ మీట్ పెట్టి చెప్పే దమ్ము సునీల్ రావుకు ఉంటే బహిరంగ చర్చకు రావాలి.కార్పొరేటర్ లను పట్టించుకోకుండా కేవలం ఎక్కడైతే కమిషన్లు దొరుకుతాయో అక్కడ అనుమతులు ఇవ్వడం జరుగుతుంది అనేది వాస్తవం కాదా. అవినీతిపై ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలకు దిగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. సీఎం అస్సూరెన్స్ నిధులతో చేపట్టిన పనుల్లో పెండింగ్ బిల్స్ ఇప్పిస్తామని కాంట్రాక్టర్ల నుండి కమిషన్లు ఆశించింది వాస్తవం కాదా. ప్రజలు ఆశించిన అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే మేము పార్టీ మారడం జరిగిందని దళితులమైన మాపట్ల రాజకీయ కక్ష చూపిస్తూ మా డివిజన్లో అభివృద్ధి పనులు చేపట్టడం లేదని 22వ డివిజన్ కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్ తెలిపినారు. ఉన్నత వర్గానికి చెందిన మీరు బీసీలు దళితులపై ఉద్దేశపూర్వకంగానే నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. చిన్న కాంట్రాక్టర్లు మీ టార్చర్ భరించలేక బిల్లుల కోసం మీకు కమిషన్లు ఇవ్వలేక ఏడుస్తున్నారు.డబ్బులకు అమ్ముడుపోయి కాంగ్రెస్ పార్టీలో చేరినారని మాపై ఆరోపణలు చేస్తున్న మీరు నాడు కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళినప్పుడు ఎంతకు అమ్ముడు పోయినారు.20 సంవత్సరాల రాజకీయ జీవితంలో ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని ప్రజలకు సంక్షేమాన్ని అందించాలని మేము పార్టీ మారడం జరిగింది తప్ప డబ్బుల కోసం కాదని గంట కళ్యాణి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.మా కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఉచిత కరెంటును 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సంక్షేమ పథకాలను మీ పార్టీ కార్పొరేటర్ల డివిజన్లో ప్రజలు వినియోగించుకోవడం లేదా. గత ప్రభుత్వంలో మీరు మేయర్ గా ఉండి ఎందుకు నగరంలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేయలేదు. ఎప్పుడూ ప్రతిపక్షంలో ఉండి పోటీ చేసిన వెలిచాల రాజేందర్ రావు ని విమర్శించే స్థాయి రాజకీయ వ్యభిచారి అయినటువంటి సునీల్ రావుకు లేదని హెచ్చరించారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు సరిల్ల ప్రసాద్, పిట్టల శ్రీనివాస్, ఆకుల నరసయ్య, వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 28వ డివిజన్ ప్రకాష్ నగర్ నందు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జయంతి వేడుకలు

- ఎమ్మార్పీఎస్ 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవాలు

**ఖమ్మం, జూలై 7 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మం నగరంలో 28వ డివిజన్ ప్రకాష్ నగర్ నందు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జయంతి పురస్కరించుకుని అలాగే ఎమ్మార్పీఎస్ 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సీనియర్ పెద్ద మాదిగైన వడ్లమూడి కోటయ్య పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక డివిజన్ ఇన్చార్జి కనకం జనార్ధన్ మాదిగ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 21 మంది యువకులతో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అంచలంచలుగా ఎదిగి ఉద్యమం ద్వారా సమాజంలో పేద ప్రజలందరికీ "ఆరోగ్య శ్రీ" కార్డులు అలాగే వికలాంగులకు , వృద్ధులకు , వితంతువులకు , ఒంటరి మహిళలకు పెన్షన్లు అందేలా చేయడం . మహిళల పై జరుగుతున్న హత్యాచారాలను ఖండించడం , ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించడం . ఎస్సీ ఎస్టీలకు రక్షణ కవచంగా ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను పునరుద్దరణ చేయడం లాంటి ఎన్నో ఉద్యమాలు చేసి విజయాలను సాధించి ఎస్సీ వర్గీకరణ ను భారతదేశ స్థాయిలో అనేక రాష్ట్రాలతో పాటు భారత ప్రధాని నరేంద్ర మోదీని మెప్పించే స్థాయి కి చేరుకోవటం శుభసూచికమన్నారు . ఎస్సీ వర్గీకరణ విజయం మరెంతో దూరంలో లేదంటూ భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో కూడా తీర్పు రిసర్వుడు ఐన సంగతిని గుర్తు చేశారు . అనంతరం ప్రకాష్ నగర్ నూతన మాదిగ సంఘం కమిటీ అధ్యక్షులు మానుకొండ ఉపేందర్ , సంఘం గౌరవాధ్యక్షులు కొల్లి విద్యాసాగర్ రావు , ఉపాధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి పల్లాల శ్రీనివాస్ రావు , సహాయ కార్యదర్శి మాతంగి అనిల్ కుమార్ , కమిటీ ట్రెజరర్ వడ్లమూడి వెంకటరమణ , గౌరవ సలహాదారుడు కొల్లి ఏసు , సీనియర్ నాయకులు గుడిపాటి రాములు , మానుకొండ సుందరయ్య , చిర్రా వెంకన్న , బొడ్డు వెంకన్న లు పెద్ద మాదిగైన వడ్లమూడి కోటయ్య ను శాలవలతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏపూరి కృష్ణ , కొల్లి ఉమామహేశ్వరరావు , గుద్దేటి మధు , మానుకొండ విజయ్ , నారపొంగు అశోక్ , కోదూరు చైతన్య , మానుకొండ గణేష్ , ధర్మారపు వెంకన్న , కంచపోగ అశోక్ , నారాయణ , తోల శ్రీను , వెంకన్న , రవి కిషోర్ , తదితరులు పాల్గొన్నారు .



# వీసీ పోస్టుల్లో 50% బీసీలను నియమించాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు



**కరీంనగర్ జిల్లా, జులై7(పిసి డబ్ల్యూ న్యూస్):** ( శంకర్ పట్నం మండలం) ప్రస్తుతం జరగబోయే యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ నియామకాలలో 50% పోస్టులు బీసీలకు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధానంగా జేఎన్ టీ యూ, ఉస్మానియా, పాలమూరు, శాతవాహన యూనివర్సిటీ లలో వీసీ పోస్టులతో పాటు హయ్యర్ ఏడ్యుకేషన్ కౌన్సిలర్ పోస్టులను కూడా బిసిలకు కేటాయించాలన్నారు. యూనివర్సిటిలలో దాదాపు 2,400 మంది ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, డైరెక్టర్ పోస్టులలో బీసీలకు 50% కోటా ఇవ్వాలని కోరారు. అన్ని బీసీ కులాలకు కార్పోరేషన్ లు ఏర్పాటు చేసి, పాలక మండలి వెంటనే ఏర్పాటు చెయాలన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మోతే అభినయ్ కుమార్, సర్దరన సాయిమనోజ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ మాజీ కమిషనర్ శంకర్ నాయక్‌పై తప్పుడు అరోపణలు దుష్ప్రచారం చేస్తున్న వారిపే మూల్యం చెల్లించక తప్పదు

- లీగల్ నోటీస్ పంపిస్తాం: గిరిజన సంఘాలు
- తెలంగాణ ఉద్యమకారుడు శంకర్ నాయక్ విద్యార్థి నాయకుడి నుంచి దశలవారీగా స్వయంకృషితో ఎదిగిన ఎదుగుదలను చూసి ఓర్వలేక సంబంధంలేని రైతుల ముసుగులో ఆరోపణలు
- దళిత, గిరిజన జేఏసీ నేతలు
- గుగులోత్ సురేష్ నాయక్,మట్టి ప్రసాద్, మట్టే గురుమూర్తి.

**ఖమ్మం జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ ఉద్యమకారులు బడుగు, బలహీన వర్గాల నాయకుడు తెలంగాణ రాష్ట్రం మొదటి గిరిజన ఆర్టిఐ కమిషనర్ డాక్టర్ గూగులోత్ శంకర్ నాయక్ పై కొందరు అనుచిత వాక్యాలు చేసి ఆసత్య ప్రచారాలు చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవాలని దళిత , గిరిజన సంఘాల జేఏసీ నాయకులు అన్నారు . ఖమ్మం లోని మమిళ్ళగూడేం ప్రెస్ క్లబ్ లో దళిత, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ గూగులోత్ సురేష్ నాయక్,దళిత సంఘ కన్వీనర్ మట్టే గురుమూర్తి, బహుజన మూక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు మట్టి ప్రసాద్ మాట్లాడుతూ నీరుపెద గిరిజన కుటుంబంలో జన్మించిన గూగులోత్ శంకర్ నాయక్ అంచలంచేలుగా ఉస్మానియా యూనివర్సిటీలో అభ్యాసం చేసి తెలంగాణ ప్రత్యేక ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రంలోని అత్యున్నత పదవి అయిన ఆర్టిఐ కమిషనర్ గా ఎదిగారని అలాంటి నాయకులపై ఆరొచ్చిత వాక్యాలు ఆరోపణలు చేసి తన యొక్క వ్యక్తిత్వాన్ని దిగజారే విధంగా కొంతమంది దుండగులు ఆరోపణలు చేస్తున్నారని ఇట్టీ ఆరోపణలపై వాస్తవం లేదని తీవ్రంగా ఖండించారు. ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని న్యాయబద్ధంగా పోరాడి గెలుపొందాలి తప్ప ఇతరులపై అసత్య ప్రచారాలు చేసి ఇతరుల యొక్క వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా దుష్ప్రచారాలు చేయొద్దని తీవ్రంగా ఖండిస్తున్నాము అలాగే శంకర్ నాయక్ గారి మాజీ ఆర్టిఐ కమిషనర్ అని పదేపదే ప్రస్తావిస్తూ సంబంధం లేని విషయాల్లో వారి పేర్లను వాడుకొని వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా అలాగే పరువు ప్రతిష్టలను దిగజార్చే విధంగా పని చేస్తున్న ముఠాకు కూడా లీగల్ గా నోటీసులు సర్వ్ చేస్తాం మూల్యం చెల్లించక తప్పదు. కారేపల్లి సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొంతమంది రాజకీయ నాయకులు మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకన్న, బోడ రవి, మెకానిక్ పచ్చిపాల వెంకట్ వారి స్వలాభం కోసం రైతులను ఊసిగలిపి శంకర్ నాయక్ పై అనుచిత వాక్యాలు చేస్తు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. గతంలో కూడా పదేపదే శంకర్ నాయక్ గారికి బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు డిమాండ్ చేసింది కూడా అందరికీ తెలిసిందే కేవలం వీరి స్వార్థం కోసం సమస్యను జటిలంగా సృష్టించి లేనిపోని నిందలు వేయడానికి కుట్రకు పాల్పడుతున్నారు భవిష్యత్తులో శంకర్ నాయక్ గారికి వారి కుటుంబ సభ్యులకు ఏమి జరిగినా పైన పేర్కొన్న ముఠా సభ్యులు బాధ్యులు ఇది మీడియా ముఖంగా తెలియజేస్తున్నాము ఈ సందర్భంగా సంఘటన జరిగిన లిప్రదేశంలో ఉన్న ప్రత్యక్ష సాక్షి వెంకన్న మాట్లాడుతూ ఈ సంఘటన సంబంధించిన విషయంలో శంకర్ నాయక్ గారి పేరు మీద ఎటువంటి భూమి పత్రాలు లేవనీ . వారి కుటుంబ సభ్యులు భూములను కొనుగోలు చేశారు. భూములు కొనుగోలు చేసి నగదు లావాదేవీలు రూల్స్ ప్రకారం బ్యాంకులో లీగల్ గా డీడీ కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారనీ. ఇట్టి దుష్ప్రచారాన్ని నమ్మొద్దనీ స్థానిక, జిల్లా ప్రజలు నిజాలను తెలుసుకోవాలని అన్నారు. ఏది ప్రచారం చేసిన ఇరు వర్గాల అభిప్రాయాలు తీసుకొని నిజ నిజాలు బయటపెట్టాలి ఈ ప్రజాస్వామ్య దేశంలో చట్టాలు కోర్టులు న్యాయస్థానాలు ఉన్నాయి న్యాయస్థానాల ఆదేశాల మేరకే ఇప్పటివరకు ముందుకు నడుస్తున్నారుపచ్చిపాల భద్రయ్య అనే వ్యక్తి పచ్చిపాల రాములుగా మరొక ఆధార్ కార్డు సృష్టించి, రాములుగా సింగరేణిలో ఉద్యోగం చేస్తూ, భద్రయ్య గా ప్రభుత్వ ఫలాలను పొందుతున్నాడనీ. కారేపల్లి సింగరేణి మండలం లోని భూములు ఏజెన్సీ పరిధిలోకి వస్తాయి. ఏజెన్సీ అనగా 1/70 %రాజు% ప్రకారం భూములు కేవలం గిరిజనులకు మాత్రమే సొంతం. గిరిజనేతురుల నుండి గిరిజనులు కొనుగోలు చేయవచ్చు. కానీ గిరిజనుల నుండి గిరిజనేతరులు కొనుగోలు చేయరాదు. కొనుగోలు చేసిన లేదా వారసత్వంగా వచ్చిన సరే గిరిజనేతరులకు ప్రభుత్వం నుండి పట్టా అనేది జారీ చేయకుడదు. ఇట్టీ శంకర్ నాయక్ పై జరుగుతున్న దుష్ప్రచారంపై ఆయన తీవ్రంగా ఖండించారు.ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం జరిగితే గిరిజన సమాజం గుణపాఠం చెప్తాం అని చెప్తూ శంకర్ నాయక్ కి గిరిజన దళిత సమాజం విద్యార్థి యువతలోక అందరం అండగా ఉంటాం అని తెలియజేస్తున్నాంఈ ఘటనలో మొన్న జరిగిన సంఘటనను కొంతమంది దుష్టశక్తులు పనిగట్టుకొని ఆయనకు ఏదో ఒకటి చేసి ఆ నిందలు శంకర్ నాయక్ మీద వేయాలని కుట్ర పన్నుతున్నారు మీడియా ముఖంగా అధికారులకు ప్రజలకు నిజానిజాలు తెలియజేస్తున్నాంఈ సంఘటన స్థలంలో శంకర్ నాయక్ లేడు అలాగే శంకర్ నాయక్ పేరు లేదు ఈ గొడవకు సంబంధించిన టైటిల్ బుక్ గాని రిజిస్ట్రేషన్ గానీ భూమి గానీ శంకర్ నాయక్ గారి పేరు లేదు శంకర్ నాయక్ గాని కుటుంబాల కు పచ్చిపాల భద్రయ్యకు ఎలాంటి సంబంధం లేదు పచ్చిపాల సోమయ్య పచ్చిపాల శ్రీనివాసు, పచ్చిపాల మల్లయ్య పచ్చిపాల రామయ్య పచ్చిపాల సోమమ్మ వారు భూములమ్మారు వాళ్ల దగ్గర నుంచి భూమి కొనుగోలు చేయడం జరిగింది. ఏదైనా అడగాలనుకుంటే పచ్చిపాల కుటుంబ సభ్యులతోనే మాట్లాడాలి కానీ వాళ్లకు వదిలిపెట్టి గిరిజనులు అమాయకులు ఉన్నారని గిరిజనుల శంకర్ నాయక్ మీద పడి ఇష్టం వచ్చినట్టు మాట్లాడతామంటే ఊరుకునేదే లేదు ఇది మా హెచ్చరికకొన్ని మీడియాలు అయితే శంకర్ నాయక్ ని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని అలాగే ఒక వంతు భూమి కొని మూడింతలు కబ్జా చేశారని చెప్పి కనీసం వాస్తవాలు నిజ నిజాలు తెలుసుకోకుండా దుష్ప్రచారం చేస్తున్నాయి వాళ్లకు కూడా న్యాయపరంగా లీగల్ గా ఎదుర్కొంటాం.



# సిత్లా పండుగను 9న రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజున జరుపుకోవాలి..




**ఖమ్మం, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** ఈ నెల 9న సిత్లా పండుగను ఒకే రోజున రాష్ట్రవ్యాప్తంగా జరుపుకోనీ గోరు బంజారా జాతీయ ఐక్యతను చాటాలని గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య శోభన్ నాయక్ స్థానిక బంజారా భవన్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.లచ్చు నాయక్ అధ్యక్షతనలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ గోర్ బంజారుల పవిత్రమైన మొదటి పండుగ సిత్లా పండుగను రాష్ట్రమంతటా ఒకేరోజు నిర్వహించాలని కోరారు . ప్రజా ప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు గోరు బంజారా ప్రజలు ఇట్టి విషయాన్ని తమ తమ తండాలలో ప్రత్యేక్షంగా గాని పరోక్షంగాగాని సోషల్ మీడియా ద్వారాగాని తెలియజేసి ఒకేరోజు జరుపుకునే విధంగా కృషి చేయాలన్నారు . తద్వారా ప్రభుత్వం నుండి సెలవు దినం మరియు ఆర్థిక సహాయం కోరే అవకాశం ఉంటుందని , ఈ పండుగ ముఖ్య ఉద్దేశ్యం పశువు సంపద బాగుండాలని , వర్షాలు సమృద్ధిగా కురవాలని , పాడీ , పంట బాగా పండాలని ఏడుగురు వనదేవతలను ప్రతిష్టించి కొలిచే పవిత్రమైన ఈ సిత్లా పండుగ అని తెలియజేశారు . ఈ కార్యక్రమానికి తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు భూక్య శోభన్ నాయక్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య లచ్చు నాయక్ , కోశాధికారి ధారావత్ రాములు నాయక్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.కోటేశ్వరరావు , నాయకులు బి దేవుల నాయక్ , బానోత్ శ్రీధర్ నాయక్ , బి.మంగ్య నాయక్ , బి.కెస్య నాయక్ , లూనావత్ శంకర్ నాయక్ , లూనావత్ కృష్ణ నాయక్ , బి.కిరణ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలి...!

- తోటి సిబ్బంది వేధింపులు అవమానాలకు తట్టుకోలేక
- ఎస్సై శ్రీనివాస్ పురుగుల మందు సేవించి ఆత్మహత్య
- నేటికి కులవివక్షత విశ్వరూపం దాల్చుతుందని ఆవేదన వ్యక్తం
- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య డిమాండ్



**మరిపెడ, జులై 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని కులవక్షత వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మరిపెడ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక పేట గ్రామానికి చెందిన దళిత యువ ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ పోలీస్ అధికారులు, తోటి సిబ్బంది వేధింపులు అవమానాలకు తట్టుకోలేక ఎస్సై శ్రీనివాస్ గత నెల 30న మహబూబాబాద్ లో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకోగ, హైదరాబాదు యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందడందురదృష్టకరమన్నారు. చివరి సమయంలో పోలీస్ శాఖలో జరుగుతున్న వివక్షతను తానుబడ్డ బాధలను వీడియో వైరల్ కావడం చర్చ జరిగిందన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న నేటికి కులవివక్షత విశ్వరూపం దాల్చుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాదులో పీహెచ్డీ విద్యార్థి వేముల రోహిత్ కు కుల వివక్షతకు అవమానానికి గురై ఆత్మహత్య చేసుకోగా, నేడు అశ్వరావుపేట ఎస్సై శ్రీనివాస్ తాను విధులు నిర్వహిస్తున్న పోలీస్ శాఖలో జరిగిన అన్యాయాన్ని అవమానాన్ని భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని, దళితులు గిరిజనులు ఉన్నతమైన విద్యని చదువుకొని ఉద్యోగాలలో రాణిస్తుండగా నేటికి సమాజంలో కులవివక్షతతో అవమానాలు ఆవేదనలు జరగడం సిగ్గుచేటు అన్నారు. ఇంత జరుగుతున్న పై స్థాయి అధికారులకు తెలిపిన దళితుడని భావంతో ఎవరు కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వివక్షత రూపాన్ని చూసి ఎస్సై భరించలేకపోయారని పేర్కొన్నారు. పేద కుటుంబంలో పుట్టి పోలీస్ శాఖలో ఎస్ఐగా పనిచేస్తూన్నా శ్రీరాముల శ్రీనివాసును అనేక అవమానాలకు గురి చేసిన వైనం తాను వెల్లడించిన వీడియోలో వైరల్ కావడం అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. ఎస్ఐ శ్రీనివాసు ఆత్మహత్య గల కారణాలను వాస్తవాలను వెలుగులోకి రానీయకుండా అధికారులుతొక్కిపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయని. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శ్రీనివాస ఆత్మహత్యకి కారుకులవైన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకొని కిందిస్థాయి ఉద్యోగులకు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ నాయకులు పత్తిపాటి వినయ్, జే పరశురాములు, డి ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న ఏస్ఐ శ్రీనివాస్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్సగ్రేషియా ఇవ్వాలి...

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టిరాజు...



**సిద్దిపేట జిల్లా, జులై 07(పిసి డబ్ల్యూన్యూస్):** (హుస్నాబాద్ భార్గవాపురం, కోహెడ) భద్రాద్రి జిల్లా అశ్వరావుపెట ఏస్ ఐ శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకొని చనిపోవడం చాలా చాలా విచారకరం బాధాకరమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఏస్ ఐ ఆత్మహత్య చేసుకొని చనిపోవడం అత్యంత విషాదకరం వారికి జోహార్లు వారి కుటుంబానికి బంధుమిత్రులకు సంతాపం సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ ఘటనపై సత్వరం న్యాయవిచారణ జరిపించి నిజాలను నిగ్గు తేల్చాలని వారి భార్య ఆరోపించినట్టుగా వారు దోషులని తేలితే చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఏస్ ఐ శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబానికి ఒక కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి అతని భార్యకు ఉద్యోగం ఇవ్వాలి పిల్లలకు మంచి విద్యను ప్రభుత్వమే అందించాలని కోరారు.

# ప్రైవేట్ స్కూల్ ఫీజులు తగ్గించాలని, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్‌కు వేతనాలు పెంచాలని రౌండ్ టేబుల్ సమావేశం(సిఐటియూ)డిమాండ్



**కరీంనగర్, జులై7(పిసి డబ్ల్యూ న్యూస్):** ప్రైవేట్ స్కూల్ ఫీజులు తగ్గించాలని, అందులో పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి వేతనాలు పెంచాలని సిఐటియూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పేరెంట్స్,టీచర్స్,ఉద్యోగ, కార్మిక, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ వైద్య విద్య, ఇంజినీరింగ్, డిగ్రీ విద్యా తదితర కోర్సులకు ప్రభుత్వం నిర్దిష్టమైన ఫీజు స్ట్రక్చర్ నిర్ణయించి అమలు చేస్తుంది. కానీ పాఠశాల విద్యకు, ఇంటర్ విద్యకు నిర్దిష్టమైన ఫీజు విధానం లేదు. విద్యారంగ నిపుణులు, విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ అసోసియేషన్స్ ఒత్తిడితో ప్రయివేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణ విధివిధానాలపై వేసిన తిరుమలరావు కమిటీ సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వం బయట పెట్టలేదు. ఆయా విద్యా సంస్థలు ఇప్పటికే వసూలు చేస్తున్న ఫీజులు ఏ స్థాయిలో ఉన్నాయి. వాటికి ఉన్న ప్రమాణాలు ఏమిటి? ఇప్పటికే అసాధారణంగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలలో ఫీజు తగ్గింపు చర్యలు తీసుకుంటారా లేదా అనే అంశాలు వెల్లడి కాలేదు. ఎస్ఎఫ్ఐ, జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ పాఠశాల విద్యలో ప్రయివేటు విద్యా సంస్థలు ఫీజు స్ట్రక్చర్ ఎలా ఉండాలో ఉన్నంతలో శాస్త్రీయం గా విద్యాశాఖ జీఓ నెం.1లో స్పష్టంగా పేర్కొంది. ఈ జీఓను అమలు చేయకుండా తెలంగాణ సర్కార్ కాలయాపన చేస్తున్నది. విద్యాశాఖ జీఓ ఎంఎస్ నెంబర్1 మరియు మెమో.నం.6986/ఎస్ ఈ.జనరల్.%×%/2023, తేదీ: 31.08.2023 ప్రకారం విద్యా సంస్థలోని ప్రతీ బ్రాంచ్‌లో పాలకవర్గం ఏర్పడాలి. 8 మందితో కూడిన పాలకవర్గంలో విద్యా సంస్థ చైర్మన్ అధ్యక్షులుగా, విద్యాసంస్థ సెక్రెటరీ/ కరస్పాండెంట్ మేనేజర్ గా, ప్రిన్సిపాల్/ హెడ్మాస్టర్, బోధన సిబ్బంది వారిలో ఎంచుకున్న ప్రతినిధి ఒకరు, పేరెంట్-టీచర్స్ కమిటీ నుండి ఒకరు మరియు విద్యార్థుల తల్లిదండ్రులలో నుండి జిల్లా విద్యాధికారిచే నియమించబడిన చదువుకున్న తల్లి ఒకరు ఉండాలి. పాలకవర్గం సంవత్సరంలో కనీసం మూడు సార్లు సమావేశం కావాలి. మొదటి సమావేశం విద్యా సంవత్సరం ప్రారంభమైన వారం రోజుల్లో జరగాలి. పాలకవర్గమే ఫీజులు నిర్ణయించాలి. విద్యార్థుల నుండి వసూలు చేసే ఫీజులలో 50శాతం టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌నకు వేతనాలు చెల్లించాలి. 15శాతం ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ, గ్రూప్ ఇన్సూరెన్స్ తదితరాలకు వినియోగించాలి. బిల్డింగ్ రెంట్, కరెంటు, వాటర్ బిల్లులు, లైబ్రరీ బుక్స్, ల్యాబ్, కెమికల్స్, ఆడిట్, ఆఫీసు తదితర నిర్వహణ ఖర్చులకు 15శాతం మాత్రమే వినియోగించాలి. మరొక 15శాతం స్కూల్ అభివృద్ధికి అదనపు రూమ్‌ల నిర్మాణం, ల్యాండ్ కొనుగోలు, కొత్త కోర్సులు, సెక్షన్స్ కోసం వినియోగించుకునే వీలుంది. స్కూల్ యజమాన్యం 5శాతం మాత్రమే లాభాలు తీసుకోవాలి.పీఎఫ్, బోనస్, గ్రాట్యుటీ:- ఫీజులో 15% తో రూ.31లక్షల 50 వేల పీఎఫ్, బోనస్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ వంటి చట్టబద్ద సౌకర్యాలకు చెల్లించాలి. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శారద,ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత,ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పున్నాం రవి,మెడికల్ సేల్స్ రిప్రెసెంటేటివ్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. విద్యాసాగర్, ఏ సదానంద చారి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ కార్యదర్శి సురభి శ్రీకాంత్,సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిరుమల్లయ్య,శాతవాహన యూనివర్సిటీ యూనియన్ అధ్యక్షులు మల్కల శ్రీనివాస్, ప్రైవేట్ కార్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు డీ.మనోహర్ రెడ్డి ,లారీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ పార్టీలకు బ్రతుకులేదన్న మోడీ... ప్రాంతీయ పార్టీల దయతో ప్రధాని అయ్యారు

- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్ జిల్లా, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్‌లో కరీంనగర్ జిల్లా జడ్పీటీసి, ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశంతెలంగాణ అనే అంశాన్ని మళ్లీ ప్రజల్లో లేవనెత్తాలి...ఇద్దరు ముఖ్యమంత్రులు విభజన అంశాలపై మళ్లీ మంత్రులతో కమిటీ ఏర్పాటు చేస్తామని అనడం సరికాదుగతంలో వేసిన కమిటీలు ఎక్కడ పోయాయి.కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ నక్కల్లాగా ఉన్నారు తెలంగాణ సమస్యను రెచ్చగిట్టడానికి అని మాట్లాడటటం విడ్డూరంగా ఉంది.మేము నక్కల్లాగా లేము తెలంగాణ సమస్యలపై పులుల్లా గర్జించదానికి సిద్ధంగా ఉన్నాం. తెలంగాణ లో బీఆర్ఎస్ మళ్లీ బలమైన శక్తిగా ఎదుగుతుందిఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోయినంత మాత్రాన ప్రజలు, అసలైన ఉద్యమకాలం నాటి కార్యకర్తలు బీఆర్ఎస్ తోనే ఉన్నారు.బీఆర్ఎస్ లో యువతకు ప్రాధాన్యం ఇస్తాం...యువకులకు రాబోయే ఎన్నికల్లో టికెట్లు ఇస్తాం...ప్రజా క్షేత్రంలో ప్రతి ఒక్కరు ఉండాలిరాజకీయాల్లో గెలుపోటములు సహజంబీఆర్ఎస్ కార్యకర్తలను అధికార కాంగ్రెస్ ఎన్ని ఇబ్బందులు పెట్టిన తట్టుకుని ప్రజాసమస్యలపై పోరాటం చేస్తాం.రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 అసెంబ్లీ స్థానాల్లో గులాబీ జెండా ఎగురబోతుంది.ప్రాంతీయ పార్టీలకు బ్రతుకులేదన్న ప్రధాని మోదీ ఇయ్యాల అదే ప్రాంతీయ పార్టీల దయతో ప్రధాని అయ్యారు.పులిలా ఉన్న మోడీ పిల్లిలాగా అయ్యారురాబోయే రోజుల్లో ప్రాంతీయ పార్టీలదే కీలకపాత్ర బీజేపీ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన మూడు న్యాయ చట్టాలపై సుప్రీం కోర్టులో కేసు వేయడం జరిగింది. ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త సైనికుడిలా పని చేయాలి.నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుని అధికార ప్రక్షాన్ని నిలదీయాలి.బీఆర్ఎస్ పవర్‌లో లేకపోవచ్చు కానీ...ప్రజల్లో పవర్ ఫుల్ పార్టీగా బ్రతికే ఉంది.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్,కరీంనగర్ మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు, మాజీ జడ్పీ చైర్మన్ విజయ, మాజీ ఎమ్మెల్యే లు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఒడితల సతీష్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, మాజీ పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ రవిందర్ సింగ్, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, కుర్మాచలం అనీల్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనీల్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపాల్ రావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా జరిగిన భూలక్ష్మి మహా లక్ష్మి బోనాలు



**కరీంనగర్ టౌన్, జూలై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా మాగ్దుంపూర్ మండలం సంభయ్యపల్లి గ్రామంలో భూలక్ష్మీ మహాలక్ష్మి బోనాలు ఘనంగా జరిగాయి, జాతరలో చుట్టూ పక్క గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు, మరియు గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు అందరూ హాజరై మొక్కులు సమర్పించుకున్నారు.

# మరిపెడలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..




**మరిపెడ, జూలై 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జనక స్వామి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవీందర్, జిల్లా కమిటీ మెంబర్ వంగూరు వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు హనుమకొండ రంగన్న, జనక రమేష్, అశోక్, భుజంగం జనక చంద్రయ్య భాష్పాంగ్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# సార్‌కి ఘన సన్మానం



**చిట్యాల, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల రామ్ నగర్ కాలనీ కి చెందిన పాముకుంట్ల తిరుపతయ్య ప్రైమరీ స్కూల్లో హెచ్‌ఎంగా పదోన్నతి పొందిన సందర్భంగా చిట్యాల ప్రభుత్వ పాఠశాలలో ఘన సత్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర కార్యదర్శి పుల్ల మల్లయ్య, మాట్లాడుతూ 1997 లో ఎంతో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించి పదోన్నతి పొందడం మన చిట్యాల గ్రామానికి, రామ్ నగర్ కాలినికి ఎంతో గర్వకారణం అని అన్నారు. పాముకుంట్ల తిరుపతియ్య మాట్లాడుతూ నాకు గతములో ఎన్నో అవార్డ్స్ వచ్చిన కూడా ఈ రోజు ఇంత పెద్ద కార్యక్రమము నిర్వహించి నన్ను సన్మానం చేయడం నేను కష్టపడినా దానికి గ్రామ ప్రజలు నన్ను ఇంత పెద్ద గా సన్మానం చేయడం నా జీవితములో ఎప్పుడు కూడా మర్చిపోను. నా వంతుగా ఉపాధ్యాయులుగా ప్రభుత్వ ఉద్యోగం కి ప్రయత్నం చేస్తున్న అభ్యర్థులకు అందరికి స్టడి సర్కిల్ ఏర్పాటు చేసి ఉద్యోగం పొందుటకు నా వంతు సహాయం అంద చేస్తాను అని ప్రకటించారు.ఈ కార్యక్రమం నిర్వహించిన ప్రతి ఒకరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు కట్కూరి నర్సయ్య, ఆరెపల్లి అంకుస్,ఆరెపల్లి మల్లయ్య,ఆరెపల్లి నర్సింహారములు,, జన్నే యుగేందర్, ముత్యాల మొగిలి, కట్కూరి మొగిలి, చింతల సాంబయ్య, రంగన్న, బిక్షపతి, శిలపాక రాజేందర్, శనిగరపు మహేష్ సరిగమ్ముల రాజేందర్, గురుకుంట్ల కిరణ్, మాసు ఆత్మీయులు, శ్రేయభిలాసులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో రూ.2.9కోట్ల విలువైన బంగారం స్వాధీనం..!

**హైదరాబాద్,జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు పెద్ద ఎత్తున బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న బంగారం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.2.9కోట్ల వరకు ఉంటుందని అధికారులు ఆదివారం తెలిపారు. కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు బస్సులో బంగారాన్ని తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. బంగారం నాలుగు కిలోల వరకు ఉంటుందని డీఆర్ఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు పేర్కొన్నారు. అక్రమంగా బంగారాన్ని పలువురు వ్యక్తులు తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు అధికారులు స్వాధీనం వలవేసి పట్టుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇద్దరు వ్యక్తులు బట్టల్లో దారి స్మగ్లింగ్ చేస్తున్నట్లు చెప్పారు. మొత్తం 3,982.25 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామని.. బంగారం విలువ రూ.2.9కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. ఇద్దరు వ్యక్తులపై కస్టమ్స్ చట్టం కింద అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.

# వితంతువుల యుద్ధ కర్త కృష్ణ మాదిగకి జన్మదిన శుభాకాంక్షలు

- రాజీవ్ గృహ కల్ప కాలనీ ప్రజలు







**మేడ్చల్ – మల్కాజ్గిరి,జులై 7(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయి గూడ మున్సిపాలిటీ రాజీవ్ గృహ కల్ప కాలనీ డాక్టర్ బిఅర్ అంబేద్కర్ మరియు డాక్టర్ బాబూ జీవన్ రామ్, సెంటర్ లో వారికీ పూలమాలలు వేసి ప్రజల సమక్షంలో ఈరోజు మందకృష్ణ మాదిగ యాభై తొమ్మిదవ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం హక్కుల కోసం స్థాపించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ముప్పై వసంతల జెండా పండుగను పురస్కరించుకొని )యెక్క నూతన జెండాను ఎంఅర్ పి ఎస్ – అర్ జి కె కాలనీ అధ్యక్షులు డాక్టర్ గోల్లూరి రాజు మరియు కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు మందకృష్ణ మాదిగ ఆరోగ్యశ్రీ, వికలాంగుల, వృద్ధులు, వితంతువుల యద్ధ కర్త గా వారి హక్కుల కోసం ప్రజలను చైతన్యం చేసి పోరాటంతో సాధించారు. అని అన్నారు. ఈ కార్యక్రమం లో కాలనీ ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ, దమ్మాయి గూడ మున్సిపాలిటీ కౌన్సిలర్స్ మరియు , ఆటో యూనియన్, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.


# అస్నాల శ్రీనివాస్ రచించిన రణధీర సీతక్క పుస్తకావిష్కరణ

- సీతక్క పై కవిత పాడిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**హనుమకొండ ప్రతినిధి, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా పరిషత్ సెమినార్ హాల్లో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి, తెలంగాణ రైతన్న సాయుధ పోరాటం అమరుల స్మరణ సందర్భంగా అస్నాల శ్రీనివాస్ రచించిన రణధీర సీతక్క పుస్తకావిష్కరణ, పరిచయ సభ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్కతో తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. అస్నాల శ్రీనివాస్ రచించిన రణధీర సీతక్క పుస్తకాన్ని ఆవిష్కరించారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.సీతక్క పై కవిత రాసిన ఎంపీ కడియం కావ్య ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ.. మంత్రి ధనసరి అనసూయ సీతక్క అంటే తనకు మొదటి నుండి ఎంతో ప్రేమ అని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. కరోనా సమయంలో సీతక్క ప్రజలకు అందించిన సేవలతో దేశవ్యాప్తంగా వారు ఏంతో మంది అభిమానులను సంపాదించుకున్నారన్నారు. సీతక్క జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవించి ఈ స్థాయికి చేరుకున్నారని, ప్రజలకు సేవ అందించాలనే మాలాంటి వారికి వారు ఎంతో ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలపై నిత్యం పోరాడే వ్యక్తి సీతక్క అని కొనియాడారు. సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య అప్పటికప్పుడు సీతక్క పై కవిత రాశారు.ఉద్యమదారుల్లో స్వేద సేద్యపు మట్టిలో పుట్టిన అడవి పువ్వు సీతక్కకాలుకే కాదు గుండెకు గాయాలైనా నిశ్చలంగా నిలబడిన ధీర సీతక్క'అడవి బిడ్డలు, ఆడబిడ్డలకు అమృత ధార సీతక్కచెమట చుక్కలకు హాయినిచ్చే చెరగని చిరునవ్వుకు చిరునామా సీతక్కనిద్రలేని కళ్లతో ఆదివాసీల అభివృద్ధికి స్వప్నించిన స్నేహిత సీతక్కఅణగారిన వర్గాల ఆకలి దప్పికలనుండి విముక్తినిచ్చే ఆత్మీయ ఆలింగనం అలసట తెలియని నిలువెత్తు ప్రేమ మూర్తి ఆ సమ్మక్క సారక్క అంశ మన సీతక్క"అంటూ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు రాసిన కవిత చదివి వినిపించి మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి బహుమతిగా అందజేశారు. బహుమతి అందుకున్న మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం రణధీర సీతక్క పుస్తకాన్ని రచించిన అస్నాల శ్రీనివాస్ ని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డా. రియాజ్, మరియు తేజావత్ బెల్లయ్య నాయక్, తీగల జీవన్ గౌడ్, సంగోజు రవి తదితరులు పాల్గొన్నారు.





# 30వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ మొండ్రాయి గ్రామ అధ్యక్షులు పరికి యాకయ్య మాదిగ












**సంగెం, జులై 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగెం మండలం మొండ్రాయి గ్రామంలోఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పరికి యాకయ్య మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు, గ్రామ పెద్దల సమక్షంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది.ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాట్లాడుతూ 30వ ఎమ్మార్పీఎస్, ఆవిర్భవ దినోత్సవం తాడిత, పీడిత, బడుగు, బలహీన వర్గాల, ఆశాజ్యోతి, వికలాంగుల, ఆత్మబంధు, వృద్ధుల, వితంతువుల, పెద్దకొడుకు,పేదల పెన్నిధి, అణగారిన కులాల ఉద్యమ రథసారథి మన్యశ్రీ మందకృష్ణమాదిగ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ 30 ఏండ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను స్మరించుకుందాం మాదిగ జాతి విముక్తికై పునరంకితమవుదాం మాదిగ దండోరా మన పునాది. మాదిగ దండోరా మన ప్రగతి.మాదిగ దండోరా మన విముక్తి. మాదిగ జాతి ఆత్మగౌరవ పతాకం ఎమ్మార్పీఎస్, జెండా30 ఏండ్ల ఉద్యమ చరిత్రను సమగ్రంగా సమాజానికి, మాదిగ జాతికి మాదిగ దండోరా చేసిన సేవలను గుర్తు చేద్దాం.భారతదేశంలో 30 ఏండ్లగా ప్రజల విశ్వాసాన్ని ఆధర అభిమానులను పొంది సుదీర్ఘ కాలంగా నిలబడి రాజకీయతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే.ఇంతటి సుదీర్ఘ ఉద్యమ చరిత్ర వెనుక అనేక ఆటుపోట్లు ఉన్నాయి.నిందలు, నిర్బంధాలు, దుష్ప్రచారాలు, వెన్నుపోట్లు, నమ్మకద్రోహులు, కుట్రలు, కుతంత్రాలు, అణచివేత, అవమానాలు, ఆకలి, ప్రాణత్యాగాలు, ఇలా అనేక కష్టాలు కడలిని దాటి 30 ఏండ్ల ఎమ్మార్పీఎస్, ఉద్యమ నావ తీరం వైపు పయానిస్తుంది.ఆర్థిక బలం.రాజకీయ బలం లేకున్నా మాదిగ జాతి పెట్టుకున్న నమ్మకం. సమాజం ఇచ్చిన మద్దతు అన్ని వర్గాలు కురిపించిన ఆదరాభిమానాలు వల్ల 30 ఏండ్లుగా ఎమ్మార్పీఎస్, ఉద్యమం దృడంగా నిలబడుతూ వస్తుంది. 30 ఏండ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఇంత దృఢంగా ప్రజల్లో నిలబడడానికి మందకృష్ణ మాదిగ సమర్థవంతమైన నాయకత్వమే ప్రధాన కారణం మాదిగజాతి పట్ల సమాజం పట్ల మరింత బాధ్యత యుతమైన పాత్రను ఎమ్మార్పీఎస్ పోషిస్తుంది.ఇంకా భవిష్యత్తులో మందకృష్ణమాదిగ పీడిత, కులాల ప్రజల వైపే నిలబడతాడు.ఎమ్మార్పీఎస్, ఉద్యమం ఎప్పుడు సత్యం, కోసం ధర్మం, కోసం న్యాయం, కోసం నిలబడతాం దోపిడీ, అన్యాయానికి, వివక్షతకు, దౌర్జన్యాలకు, వ్యతిరేకంగా, నిరంతరం, పోరాడుతాం పేదరికం, కుల వివక్షత, అసమానతలు, లేని నూతన సమ సమాజ స్థాపన మా ఆశయం ఆశయాలు సాధన దిశగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రజ సేవకు ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది.ఎస్సి,వర్గీకరణ సాధించడం మాదిగ జాతి కర్తవ్యం,సామాజిక న్యాయమే మాదిగ జాతి గమ్యస్థానం, రాజ్యాంగం సాధించడమే మాదిగ జాతి అంతిమ లక్ష్యం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మొండ్రాయి గ్రామ ప్రముఖులు మాజీ సర్పంచ్ కుమారుడు గూడ రాజేందర్.గౌడ సంఘం కుల పెద్దమనిషి పోశాల సాంబయ్య. ఈ ఎక్స్ ఎంపీటీసీ కొనుకటి రాణి మొగిలి. కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కేశవులు. గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పరికి యాకయ్య .హై స్కూల్ చైర్మన్ అనుముల శ్రీలత యుగేందర్. ఎస్సీ సెల్ అధ్యక్షులు చాతల బాబు. కో ఆప్షన్ సభ్యులు దామెరుపుల స్వామి. ఎస్సీ కాలనీ కుల పెద్దమనిషి పరికి స్వామి.మాజీ వార్డ్ మెంబర్లు గూడ విజయ్ కుమార్.వేల్పుల సదానందం పరికి ఏలియా పరికి మోహన్ వేల్పుల కుమార స్వామి పరికి రాజు . ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేట ఎస్సై శ్రీనివాస్ మృతికి కారకులైన పోలీస్ అధికారుల పైన హత్య కేసు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- చార్వాక - SSF , నేషనల్ కోఆర్డినేటర్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాసు హైదరాబాదులో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మరణించడం చాలా బాధాకరం. ప్రజలను రక్షించాల్సిన రక్షక భటుల వ్యవస్థ మరొక రక్షక భటున్ని బలి తీసుకోవడం చాలా విచారకరమన్నారు. విధి నిర్వహణలో ఎస్సై శ్రీనివాస్ కి మంచి పేరు, గుర్తింపు ఉందని కేవలం దళితుడు అయినందువలన కావాలనే ఉద్దేశపూర్వకంగా కుల పరంగా ,మానసిక వేధింపులకు గురిచేసి మరియు అవమానాలకు గురి చేసి తనకు తాను ఆత్మహత్య చేసుకునే విధంగా చేశారు. ఇది ముమ్మాటికి పోలీస్ డిపార్ట్ మెంట్ చేసిన హత్య గానే పరిగణించాలని అన్నారు. శ్రీనివాస్ మృతికి కారణమైన పోలీస్ అధికారులను కఠినంగా శిక్షించాలని, సీఐ జితేందర్ రెడ్డినీ ,కానిస్టేబుల్స్ సన్యాసి నాయుడు, శేఖర్, సుభాని, శివ నాగరాజు వీరందరూ ఎస్ఐ శ్రీనివాస్ ను మానసికంగా ఇబ్బందులకు గురి చేసి, విధుల్లో ఆటంకం కల్పించి, తన గౌరవానికి భంగం కలిగించేటట్టు వ్యవహరించి ,ఆత్మహత్య కు కారణమయ్యారు. ఇందుకు సంబంధించిన స్వయంగా ఎస్సై శ్రీనివాస్ చెప్పిన వీడియో సోషల్ మీడియాలో ఉందన్నారు. సదరు పోలీస్ ఉద్యోగులను కఠినంగా శిక్షించాలని, భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 311 ప్రకారం ఎస్సై ఆత్మహత్యకు కారణమైన వారిని ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేసారు. సమాజంలో ఎస్సై స్థాయి అధికారికి ఇటువంటి వివక్ష ఎదుర్కొంటున్నాడంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. నేటికీ సమాజంలో దళితులపైన వివక్ష, అంటరానితనం,అసమానతలు వాటి రూపం మార్చుకొని ఇంకా కొనసాగుతున్నాయని దానికి నిదర్శనమే ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య అని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చదివే వేముల రోహిత్ సైతం యూనివర్సిటీలోనే ఆత్మహత్య చేసుకునే విధంగా యూనివర్సిటీలోని అధ్యాపకులు వైస్ ఛాన్సర్ మరియు తన తోటి విద్యార్థులే కారణం అయ్యారని అన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజం ఏర్పడాలంటే సమాజంలో ఉన్న కుల, మత, ప్రాంత, లింగ వివక్షలకు వ్యతిరేకంగా రాజ్యాంగం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కలిసి జీవిం చాలని పిలుపునిచ్చారు. జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ స్వతంత్రంగా విచారణ జరిపించి బాధ్యులైన వారిని చట్టపరంగా శిక్షించాలని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ సమన్వయకర్త చార్వాక డిమాండ్ చేశారు.

# అరకొర వసతులతో ప్రభుత్వ ఆసుపత్రి

- చిన్న చినుకు పడితే చాలు అంతర్గత రోడ్లన్నీ జలమయం
- సరిగ్గా లేని డ్రైనేజీ వ్యవస్థ









**భద్రాద్రి, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):**జిల్లాలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సమస్యలు ఎప్పుడు రోగులను ఆసుపత్రి యాజమాన్యాన్ని వెంటాడుతూ ఉంటాయి. ముఖ్యంగా వర్షాకాలంలో చినుకు పడితే చాలు పూర్తిగా అంతర్గత రోడ్లన్నీ జలమయమై, దుర్గంధం వెదజల్లుతుంది అసలే వర్షాకాలం ఎన్నో రుగ్మతలతో సామాన్య ప్రజలు ఇక్కడికి వస్తూ ఉంటారు. ఆసుపత్రి లోపలికి రావాలంటే ఒక ఒక యజ్ఞం లా తయారైంది. ఎటు చూసినా గుంతలతో జలమయమైన రోడ్లు దర్శనమిస్తూ ఉన్నాయి. ఆసుపత్రి యాజమాన్యం నిత్యం కార్లలో తిరుగుతున్న వీటిపై దృష్టి పెట్టె నాదు డే కరువు అయ్యాడు. నిత్యం ఆసుపత్రికి రాజకీయ నాయకులు, సంఘసంస్కర్తలు, ఆసుపత్రిని సందర్శిస్తూ ఉంటారు. ఆ సమయంలో ఇటువంటివి గుర్తు కు రావా! ఆసుపత్రి డ్రైనేజీ నుండి వాటర్ లీక్ అయ్యి ఎంత దుర్గంధం వెదజల్తున్న, కనీసం పట్టించుకునే నాధుడే లేడు. ఆసుపత్రి ఆవరణ సరిగ్గా లేక అక్కడికి వచ్చిన ప్రజలకు ఇంకా విచిత్రమైన జబ్బులు వచ్చే అవకాశం లేకపోలేదు. ప్రభుత్వ ఆసుపత్రి అంటేనే ఒక సమస్యల వలయం అనే నానుడి నుండి తేరుకొక ముందే వర్షాకాలంలో ఇటువంటి విచిత్రమైన సమస్యలు నెలకొనడంతో, రోగులు, సిబ్బంది, ఇబ్బంది పడే అవకాశం ఉంది. మలేరియా, టైఫాయిడ్, ఇంకా అంటు వ్యాధులు, వంటి వి ప్రబలే సమయం ఇది, ఇక నైనా జాగ్రత్తలు తీసుకోకపోతే ఆసుపత్రి రోగులతో కిటకిటలాడుతూ, ఆసుపత్రి సిబ్బంది కూడా రోగాల బారిన పడే అవకాశం ఉంది. అని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: టీబి జాయింట్ డైరెక్టర్ రాజేశం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):**వర్షాకాలంతో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని టీ.బి జాయింట్ డైరెక్టర్ రాజేశంఅన్నారు. ఆదివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య శాఖ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీల తో టి.బి జాయింట్ డైరెక్టర్ రాజేశం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ అధికారులు జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలు, తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి జాయింట్ డైరెక్టర్ కు వివరించారు. వైద్యశాఖ అధికారులను, ఎంపీడీవోలను, పంచాయతీ సెక్రెటరీ లను వారి పరిధిలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వానకాలంలో మలేరియా, పైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికున్ గున్యా, టైఫాయిడ్, డయేరియా, అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రాంతాల్లో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. అపరిశుభ్రత వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా, ప్రతి కాలువను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ ను తొలగించడం, బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి శుభ్రం చేయడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకు కూరలు, కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తినాలని అన్నారు. ఫీవర్ సర్వే, చేయాలని వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు. పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణపై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు సూచించారు.డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ మాట్లాడు తూ జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకు ంటున్నామని, విద్యార్థులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని అదేవిదంగా విద్యార్థులకు నెల కు ఒకసారి వైద్య పరీక్షలు చేయు విధంగా వైద్య శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాల్సిందిగా టీబి జాయింట్ డైరెక్టర్ రాజేశంను కోరారు. జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్,జిల్లా మలేరియా అధికారి స్పందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, డి టి సి ఓ శ్రీనివాస్, జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి సుకృత మరియు జిల్లా అధికారులు, జిల్లా వైద్య శాఖ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

